# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 20 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 2 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## కార్మికుల సంక్షేమమే

# మా ప్రభుత్వ విధానం



### గిగ్ వర్కర్లకు ప్రత్యేక విధానం తెస్తాం : సీఎం

### రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాల కార్మికులు భాగస్వామ్యులయ్యారన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలు చెల్లించేందుకే రూ. 1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మే డే వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'కేసీఆర్ రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే అది 3 ఏళ్లకే కూలిపోయిందని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 1000 గ్యాస్ సిలిండర్‌ను రూ. 500కే ఇస్తున్నామని వివరించారు. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమమే తమ ప్రభుత్వ విధానమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక విధానం తెస్తామన్నారు. మిగులు రాష్ట్రం అప్పుల్లోకి ఎలా పోయింది : నూతన రాష్ట్రంగా ఏర్పాటైన నాటికి మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రూ. 8.15 లక్షల కోట్ల అప్పుల్లోకి ఎందుకు పోయింది? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రం అప్పులపాలయితే కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ఆక్షేపించారు. కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసివేశారన్నారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా మన కోర్సులు లేవన్న రేవంత్ రెడ్డి, వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించామని వెల్లడించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే ..మిగతా 2లో



## కుల గణన కోసం తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుంది: సీఎం రేవంత్ రెడ్డి

### ప్రెస్ మీట్ లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,మే01,(ప్రభాత ఉదయం):ఈ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామనే కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.జనగణనతోపాటు కులగణన చేయాలని నిర్ణయించినందుకు ధన్యావాదాలు తెలిపారు.రాష్ట్రం యూనిట్ గా కులగణన చేయాలని కోరారు.తెలంగాణలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి చేశామని,తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.97 శాతం కులగణన పూర్తి చేశామని, మిగిలిన 3 శాతం మందికి మరో అవకాశం కూడా ఇచ్చామని చెప్పారు.మాట నిలబెట్టుకున్నాం.. సీఎం..రాహుల్ గాంధీ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం.ప్రజలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని తెలంగాణలో కులగణన విజయవంతం చేశామన్నారు.బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని తీర్మాణం చేశాం.ఢిల్లీ జంతర్ మంతర్ లో కులగణన కోసం ధర్నా చేశాం.ప్రధాని మోదీ తీసుకున్న జనగణనలతో కులగణను చేరుస్తామనే నిర్ణయాన్ని స్వాగతిస్తామన్నారు.అయితే దీనిని ఎప్పుడు మొదలు పెడుతున్నారు.ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలన్నారు.దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,సీనియర్ నేత కేశవ రావు, బీసీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.



## కులగణను ఏనాడూ

# పట్టించుకోని కాంగ్రెస్

### తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే

### ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, మే 1 (ప్రభాత ఉదయం): బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ..మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమ కోసం కృషి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### మేడే ఉత్సవాలు పాల్గొని జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



వరంగల్ మే1,(ప్రభాత ఉదయం బ్యూరో): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16నెలలు అయిందనీ ,ఈ 16నెలలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరిగిందనీ , కార్మిక సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని కాజీపేట బాపూజీ నగర్ పోచమ్మ గుడి కమ్యూనిటీ హాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు పలు అభివృద్ధి పనుల, కాజిపేట బస్ స్టాండ్ స్థలం కోసం మంజూరి లెటర్ తీసుకరావడం జరిగిందన్నారు.అలాగే మామునూర్ ఎయిర్ పోర్ట్ పనులు శర వేగంగా జరుగుతుందనీ ,అలాగే కాజిపేట్ ఫాతిమా బ్రిడ్జ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నవి నేను మాటల మనిషిని కాదు చేతల మనిషిని, గత పాలకులు, నాయకులు కార్మికులను తమ స్వార్ధనికి ఉపయోగించుకున్నారు . నేను కార్మిక పక్షపాతిని గత సంవత్సరం మే డే రోజున కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు అన్ని కార్మిక సంఘాలకు కార్మిక భవన్ నిర్మాణం కొరకు 150గజాలు స్థలం మంజూరు పట్టాను గురువారం కార్మికులకు ఇవ్వడం జరుగుతుంది .ఇంకా కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు ఇంకా 150 గజాలు మంజూరు చేస్తానని అన్నారు.అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతు కార్మిక భవన్ కు స్థలం మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక భవన్ స్థలం కొరకు కృషి చేసిన సీరిల్ లారెన్స్ కు కృతజ్ఞతలు, ధన్యవాదలు తెలియజేసారు. మేడే ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కాజిపేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ పోగుల జక్సన్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు గబ్బట ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్,, మేస్త్రి సంఘం అధ్యక్షులు ఇమ్మడి బాబు,, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మార్బుల్ యూనియన్ అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి భాష,చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు షేక్ అస్గర్,. కాంగ్రెస్ నాయకులు 62,63,డివిజన్ ల కార్పొరేటర్స్ జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలి, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎండీ అంకుష్, సిలువేరు విజయభాస్కర్, ఇప్ప శ్రీకాంత్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, భూషపాక శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్, దార్ల రాజకుమార్,మాతంగి స్వామి, బబ్లు,తదితరులు పాల్గొన్నారు

# జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు

ఖైరతాబాద్, ఏప్రిల్ మే 1 (ప్రభాత ఉదయం) జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు, ఉత్తమ ఎస్టీపీ లాంటి వాటిని గెలుచుకోగా.. తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది. తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. ఈ అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం.

**కార్మికుల భద్రతకు పెద్దపీట:**

బోర్డు పరిధిలో పనిచేసే కార్మికుల భద్రతకు జలమండలి పెద్దపీట వేస్తోంది. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూస్తోంది. విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని డివిజన్లలో భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహిస్తోంది. పారిశుద్ధ్య పనుల్లో ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) గైడ్ లైన్స్ అమలుపై, భద్రతా పరికరాల పనితీరు, వాటిని ఉపయోగించే విధానం, మురుగు నీటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు చేసే ప్రథమ చికిత్స వంటి అంశాలపై కార్మికులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను సైతం జారీ చేసి ఆర్నెళ్లకోసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుంది. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




సీఎం రేవంత్ రెడ్డి నుండి అవార్డు అందుకుంటున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలను

# హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేశారు

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) ఓ వైపు కోర్టులు మొట్టికాయలు వేసినా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి రాలేదు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేడు కూకట్ పల్లి నియోజకవర్గం లోని నల్లచెరువును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి పరిశీలించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారే తప్ప ఉపయోగపడే పని ఏమీ చేయలేదని విమర్శించారు. నల్లచెరువు సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని చెరువు ఉన్న విస్తీర్ణంలో మాత్రమే చేసుకోవాలని అన్నారు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో చెరువు విస్తీర్ణం ఏడు ఎకరాలు మాత్రమేనని మిగతాదంతా పట్టాభూమి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ బాధితులకు ఎటువంటి న్యాయం చేస్తారో చెప్పి ఆ తర్వాత పట్టా భూముల్లో తవ్వకాలు చేపట్టాలని హితవు పలికారు. గతంలో తన భూమి ఎక్కడ పోతుందో అని ఓ మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు సైతం పాల్పడిందని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల న్యాయం చేయాలని అన్నారు. పేదల భూములను లాక్కున్నా, కూల్చివేయడానికి ప్రయత్నించిన ఖబర్దార్ అని ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరించారు.



ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



## వరంగల్‌లో కుక్కల సైర విహారం

### కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలని అధికారులను, ప్రజా ప్రతి నిధులను కోరుతున్న ప్రజలు

వరంగల్ మే 1,(ప్రభాత ఉదయం బ్యూరో): గ్రేటర్ వరంగల్ 19, 20 డివిజన్ల పరిధిలోని కాశీబుగ్గలో పలు వీధుల్లో వీధి కుక్కలు సైరవిహారం చేస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు .గుంపులు గుంపులుగా కుక్కలు సంచరిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు కుక్క కాటుకు బలైనట్లయితే చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి వీధి కుక్కల బెడుదల సమస్యను పరిష్కరించాలని డివిజన్ ప్రజలకు కోరుతున్నారు.



## అసంఘటిత రంగ కార్మికులకు బోర్డు ఏర్పాటు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటేశ్వర్లు

### మేడే జెండా ఎగురవేసిన చిప్ప వెంకటేశ్వర్లు నేత

వరంగల్ మే 1,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలో కొత్తవాడ 80 ఫీట్ల రోడ్ నందు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా చేనేత కార్మికుల ఆద్వర్యం లో ఎర్పాటు చెసిన జెండా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు చిప్ప వెంకటేశ్వర్లు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెట్టి చాకిరీ 18 గంటల పని దినాల విముక్తి కోసం 1886 లో అమెరికా లోని చికాగో నగరం లో వేల మంది కార్మికులనీ కాల్చి చంపడం జరిగినది. వారి రక్తం తో తడిసినదే ఈ ఎర్రజెండా మేడే జెండా అని ఆన్నారు. కార్మికుల పోరాట ఫలితంగా 8 గంటల పని దినాలను పొంది శ్రమ చేస్తున్నారని, ఇప్పటికీ పనికి తగ్గ వేతనం పొందలేక పోతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులు ఆటో కార్మికులు, స్విగ్గీ, జొమాటో, ఆన్లైన్ డెలివరీ బాయ్స్ కోసం తెలంగాణ గిగ్ వర్కర్స్ బోర్డ్ ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక అద్యక్షులు రాయిని శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు దామెర రాజ్ కమల్, 12 వ డివిజన్ అధ్యక్షులు బాసాని కరుణాకర్, చేనేత జాతీయ అవార్డ్ గ్రహీత పిట్ట రాములు, శివాని ఆటో యూనియన్ అధ్యక్షులు బండి రమేష్, మండల శంకర్, ఆడెపు రవి, ఆడెపు రమేష్, కరీం, బొల్లు సతీష్, నంబి మురళి, దేవర రాము,పాషా, మామిడి రమేష్, వేముల సత్యనారాయణ, కందకట్ల రాజయ్య, అయిత శ్రీనివాస్, మేరుగు సమ్మయ్య, ఆడెపు భద్రయ్య, అంకుస్, కందకట్ల రామదాసు, మామిడాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## జె.ఎన్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి
### విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలి
### స్టేడియంలో చిన్నారులతో సరదాగా ముచ్చటించి వరంగల్ ఎంపీ
### వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను చిన్నారులకు సూచించిన ఎంపీ

వరంగల్ మే1, (ప్రభాత ఉదయం బ్యూరో): విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవానికి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువుతో పాటు ఆట, పాటలను నేర్చుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని నిర్ణయించుకోవలంటే ఇదే సరియైన వయసు అని ఎంపీ పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలని, ఫోన్, టీవీలలో పిచ్చి పిచ్చి షో లు చూసి చెడు మార్గానికి ఆకర్షితులు కావద్దని ఎంపీ స్పష్టం చేశారు. పుస్తకాలు చదువుతూ విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. క్రీడలతో మానసికంగా దృఢంగా ఉంటారని చదువుల్లో మరింత రాణిస్తారని చెప్పారు. క్రీడలను, క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేడియాల అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందని ఎంపీ తెలియజేశారు. అనంతరం సీఎం కప్ విజేతలకు ఎంపీ మెడల్స్ అందజేశారు. అనంతరం మేడే సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... క్రీడలు మానసిక, శారీరక దృఢత్వంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని జయించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఎంపీ బాల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులు ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు‘ అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండిరగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కవిరీషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

## జలమండలి నగర ప్రజల దాహార్తి కోసం ప్రత్యేక దృష్టి

### డైరెక్టర్ ఎం అమరేందర్ రెడ్డి.. జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు

ఖైరతాబాద్, మే 1(ప్రభాస్ ఉదయం) వేసవి దృష్ట్యా... పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. ఇందులో భాగంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. బసవతారకం కాన్సర్ ఆసుపత్రి దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డైరెక్టర్ ఆపరేషన్స్-1 ఎం అమరేందర్ రెడ్డి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. వేసవి తాపం వల్ల ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు, ప్రధాన కూడళ్లు.. తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో 42 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే కొన్ని కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎంలు హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వద్ద జలమండలి నెలకొల్పిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బోర్డు డైరెక్టర్ అమరేందర్ రెడ్డి

## పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన లక్ష్యమన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### 87 ,మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



వరంగల్ మే 1,(ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధిలోని 87 మంది లబ్ధిదారులకు 27లక్షల 50వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడి ఆదుకోవాలనే సంకల్పంతోగత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట, ఐనవోలు మండలాల పరిధి లోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, మండల టౌన్ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



గద్వాల: గద్వాల నియోజకవర్గంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాలలోని అక్షర స్కూల్ విద్యార్థులను, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు. తల్లిదండ్రులు, గురువులు, జన్మనిచ్చిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఒక లక్ష్యంగా పెట్టుకొని ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని చెప్పారు. అదే విధంగా అక్షర స్కూల్ విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపల్ రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వడ్ల కొనగోలు కేంద్రం ప్రారంభం



కేటి దొడ్డి మండల గువ్వలదిన్నే గ్రామంలో ఐకెపి గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం మహిళా సమాఖ్య సభ్యులు, అధికారులు ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎపిఎం సిసి గోపాల్, పర్శరాముడు, గ్రామ సంఘం కార్యదర్శి జి. సంగీత , గ్రామ కార్యదర్శి లింగన్న, ఎఇఓ జి.మమత, గ్రామపెద్దలు గోపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, శ్రీపాద రెడ్డి, బహదూర్ రెడ్డి రాజారెడ్డి, అంగడి గోవిందు ,లైన్ మెన్ ఆనంద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్ల జైలు శిక్ష, 25వేలు జరిమాన

### జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
### నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసుఅధికారులను అభినందించిన ఎస్పీ:



కొత్తకోట,మే1(ప్రభాత ఉదయం) మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన వ్యక్తికి కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష తోపాటు 25వేలు జరిమానా విధించింది. మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నోట్లో గుడ్డను కుక్కి అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్, సునీత గురువారం తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.

**కేసు వివరాలు:**

కొత్తకోట పోలీస్టేషన్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామాని కి చెందిన సమీప బంధువు చిన్ననాన్నమ్మ చనిపోవడంతో దిన కార్యాలలో పాల్గొనేందుకు పాఠశాల నుండి వచ్చిన మైనర్ బాలికపై అదే సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జి, చెన్నయ్య అనే వ్యక్తి ఒంటరిగా పడుకున్న అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు గ్రామానికి చెందినప్పటికీ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మదనాపురం మండల కేంద్రంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండేది ఈ సంఘటన ఫిర్యాదు దారు 2021 మే 21వ తేదీ రాత్రి ఒంటరిగా పండుకున్న మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు కొత్తకోట పోలీ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి కొత్తకోట ఎస్సై, నాగ శేఖర్ రెడ్డి, కేసు నమోదు చేయగా అప్పటి సీఐ మల్లికార్జున్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.బాలిక ఫిర్యాదు మేరకు సంఘటన జరిగిన ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు దిన కార్యాలను కానాయిపల్లి శివారులోని శివాలయంలో శివాలయంలో నిద్ర చేయుటకు వెళ్లారు అదే రోజు రాత్రి భోజనం చేసిన అమ్మాయి అత్త, మామ బాబాయి లతో కలిసి ఇంటి ముందు పడుకున్నారు. వారిని గుర్తించిన నేరస్తుడు చెన్నయ్య నిద్రపోతున్న అమ్మాయి దగ్గరికి వెళ్లి నోట్లో చున్నీ కుక్కి బలవంతంగా అక్కడనుండి తమ ఇంట్లోకి ఎత్తుకెళ్లి శారీరకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. నిద్రలో మేల్కొన్న మా మామ అత్త ఇరువురు లేచి అమ్మాయి కోసం వెతుకుతుండగా నేరస్థుడు భయంతో వదిలిపెట్టి పారిపోయాడు ఇది గుర్తించిన చుట్టు ప్రక్కన వారు తమ సమీప బంధువులు పోలీసులకు సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేశారు. దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి సీఐ, మల్లికార్జున్ రెడ్డి, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ, రాంబాబు ఎస్సై, ఆనంద్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, కె, సత్యం, హెడ్ కానిస్టేబుల్, జి, మన్యం కొండ కోర్టు కానిస్టేబుల్, ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి, శ్రీనివాసచారి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ విధానం

మొదటి పేజీ తరువాయి...

స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశామని వివరించారు. అప్పులపై కిస్తీలకే రూ.6 వేల కోట్లు : ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోందన్న సీఎం, గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకే రూ.6 వేల కోట్లు పోతోందన్నారు. ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు అవుతుందన్నారు. ప్రతి నెలా రూ.22 కోట్లు వేల కోట్లు వస్తే తప్ప ప్రభుత్వ కనీస అవసరాలు తీరవని, సర్పంచ్‌లకు బకాయిలు గత సర్కారు పెట్టిపోయిందేనన్నారు. ఎక్కడ దొరికితే అక్కడ అడ్డగోలుగా అప్పులు తెచ్చారని ఆక్షేపించారు. ఆర్థికంగా ఇంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే కొత్త డిమాండ్లు చేస్తే ఎలా? అని రేవంత్ రెడ్డి అన్నారు. ఏమైనా సమస్యలుంటే కూర్చొని పరిష్కరించుకుందామని వివరించారు. ఉట్టి తెగిపడాలని మాజీ సీఎం రోజూ శాపనార్థాలు పెడుతున్నారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని మాజీ సీఎం గుర్తుంచుకోవాలి హితవు పలికారు. ‘కపట నాటక సూత్రధారి మళ్లీ బయటకు వచ్చాడని నమ్మి మోసపోవద్దు’ అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన డి.బాలయ్యకు సన్మానం






ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటీ కమిషనర్ డి బాలయ్య ను ఘనంగా సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు, పుర ప్రముఖులు

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం) : నీతి నిజాయితీలకు మారు పేరుగా నకిరేకల్ మునిసిపల్ కమిషనర్ గా పనిచేసిన డి బాలయ్య ఉద్యోగ జీవితాన్ని గడిపారని రాజేంద్రనగర్ కు చెందిన పుర ప్రముఖులు, విశ్రాంత ఉద్యోగులు కొనియాడారు. మునిసిపల్ కమిషనర్ గా పనిచేస్తు ఉద్యోగ విరమణ పొందిన డి.బాలయ్యను గురువారం రాజేంద్రనగర్ లో పుర ప్రముఖులు, విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు జి.అంజయ్య గౌడ్, రాములు లు మాట్లాడుతూ, 1992 లో శానిటరీ ఇనెస్పెక్టర్ గా రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన బాలయ్య రాజేంద్రనగర్ ప్రాంతానికి ఎంతగానో సేవలందించారన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ గా, అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్. లైసెన్స్ ఆఫీసర్, గ్రేడ్–1 మున్సిపల్ కమిషనర్ అంబర్ పేట్ లో, సెకండ్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పటాన్ చెరువు లో, నకిరేకల్ లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ఎక్కడ పనిచేసిన మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. నీతి, నిజాయితీలకు మారుపేరుగా ఆయనకు గ్రేటర్ లో పేరుందన్నారు. ఉద్యోగం జీవితం ప్రారంభిం చిన తొలి రోజులలో ఉన్నటువంటి చిన్నపాటి అద్దె ఇంట్లోనే నేటికి జీవనం సాగిస్తు పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన బాలయ్య శేష జీవితంలో దేవుడు ఆయురారోగ్యాలనిచ్చి కాపాడాలని ప్రార్ధిస్తున్నామన్నారు. బాలయ్యను సన్మానించిన వారిలో విశ్రాంత ఉద్యోగులు మోతీలాల్ , భీమయ్య, అబ్బయ్య, శంకర్ లింగం నర్సింహ్మాగౌడ్, వెంకటేశ్వర్ రావు, కుద్దుస్, పుర ప్రముఖులు దుంబాల వేమారెడ్డి, మనోహర్. వెంకటేశ్ తదితరులున్నారు.



స్వీట్లు పంచి పెడుతున్న విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు బిక్షపతి

## కేంద్ర క్యాబినెట్ కులగణనపై తీసుకున్న నిర్ణయంతో స్వీట్లు పంచుకున్న విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగులు

రాజేంద్రనగర్, మే 1 ( ప్రభాత ఉదయం) ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గురువారం కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం సందర్భంగా తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా బీసి ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.దేశవ్యాప్త కుల గణన చేయడ తో పాటు బీసీలకు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో సవరణ చేసి బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 50 శాతానికి రిజర్వేషన్ పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ప్రభుత్వము జనాభా లెక్కలు చేసి విద్యా ఉద్యోగ రంగాల్లో రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన 42 శాతం రిజర్వేషన్ కి పార్లమెంట్లో బిల్లు పాస్ చేసి చట్టం తీసుకువచ్చిన తరువాతనే జనాభా లెక్కలు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని మరొకసారి కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి బీసీ ఉద్యమ నాయకుల పోరాటానికి న్యాయమైన డిమాండ్ ను నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వము తెలంగాణ సమాజానికే కాకుండా భారతదేశానికి ఒక దిక్సూచిగా నిలవాలని కోరుకున్నారు. జనాభా లెక్కల విషయ లో కీలకంగా పోరాటం చేసిన తెలంగాణ ముఖ్య నాయకులు జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ ఉద్యోగులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సతీష్, డాక్టర్ చైతన్య, అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దశరథ ,ఎం రమేష్, మహేష్ ,రజనీకాంత్, గణేష్, నవీన్ యాదవ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




## సత్తా చాటిన కేటిదొడ్డి కేజిబివి విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం) పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కేటిదొడ్డి కేజిబివి విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనబరిచారు. గురుకుల పాఠశాలల్లో 41 మంది విద్యార్థులకు 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కే.శృతి 539, ఇ.శివాణి 523, అక్షర 523, శిరీష515,భవ్యశ్రీ515 మార్కులు సాధించారు. కేజిబివిలో మెరుగైన ఫలితాలు రావడంపై ఎస్ఓ పద్మ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఎస్ఓ,ఉపాధ్యాయులు అభినందించారు.


## కార్మిక రాజ్య స్థాపనతోనే సమస్యల పరిష్కారం

### సీపిఎం కార్యదర్శి ఏ. వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం) రేవంత్ రెడ్డి సిపిఎం దేశంలో కార్మిక రాజ్య స్థాపన ద్వారానే కార్మిక వర్గ సమస్యల పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు గురువారం మేడే సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవజాతి చరిత్రలో మునుపెన్నడు చూడని విధంగా దేశంలో ఆర్థిక రాజకీయ సామాజిక సంక్షోభాలు పెరిగిపోయాయని దీనికి కారణం పెట్టుబడి దారి సమాజం అనుసరిస్తున్న విధానలే అని విమర్శించారు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారికి లబ్ధి చేకూర్చే విధంగా చట్టాలను మార్చడం విచ్చలవిడిగా సాగుతున్న అవినీతికి వంత పాడటం వంటి విధానాలను కొనసాగింపు ద్వారా దేశంలో పెరుగుతున్న సంక్షోభాలకు కారణం అవుతున్నాయని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రైవేట్ సంస్థలో విచ్చలవిడిగా పెరుగుతున్న శ్రమదోపిడి కూడా కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గడానికి కారణం అన్నారు చివరికి పెట్టుబడిదారులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సంఘాలు పెట్టుకునే హక్కులు కూడా కాలరాస్తున్నారని విమర్శించారు అసమానతలు లేని సమాజం కోసం సిపిఎం పార్టీ పోరాడుతుందని చికాగో కార్మిక వీరుల స్ఫూర్తితో దేశంలో కార్మిక రాజ్య స్థాపనకై కార్మిక వర్గం నడుం బిగించాలని




పిలుపునిచ్చారు మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని ప్రజలు కార్మికులు కర్షకులు ఈ సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు నరేష్ రామ కృష్ణ భాష రంగన్న వెంకటేష్ రాముడు గజేంద్ర తదితరులు పాల్గొన్నారు





ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎర్వ సత్యనారాయణ, దేశాల భూపాల్ తదితరులు

## నవ యువ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం) : యువత సామాజిక కార్యక్రమాలను చేపడుతు పలువురికి ఆదర్శంగా నిలవాలని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎర్వ సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది దేశాల భూపాల్, సేవా భారతి తెలంగాణ కార్యదర్శి జయప్రధాదేవి లు అన్నారు. నవ యువ యువజన సంఘం అద్వర్యంలో కాటేదాన్ అప్కోకాలనీ మార్కండేయ పద్మశాలి ట్రస్టు భవనంలో సమ్మర్ క్యాంపులో బాగంగా యువత కు ఉచిత కంప్యూటర్ కోర్సును ప్రారంభించారు. అ కోర్సును గురువారం వారు ప్రారంభించి ప్రసంగించారు. నవయువ యువ జన సంఘం అధ్యక్షుడు ఎర్వ కుమార స్వామీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రాంతంలో విద్యా, సామాజిక, సాంఘిక చైతన్య కార్యక్రమాలను చేపడుతు అనేకమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేవటి సమాజాన్ని మంచి మార్గం లో నడిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక పెద్దలు కాశీగారి యాదగిరి, దొంత రాజు, కొంపల్లి జగదీశ్, ఐ. లక్ష్మి, చంద్రకళ, సామల యాదయ్య, రమేశరెడ్డి, జి.శ్రీనివాస్, గణేశ్ గాయత్రీ. గుర్రం తిరుపతమ్మ, హేమలత, శ్రావణి. రాజలక్ష్మీ, స్వప్న, ఐశ్వర్య, భార్గవి, దీక్షిత, జీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

## దేశ వ్యాప్తంగా కుల గణన చేయడానికి నిర్ణయం తీసుకోవడం సంతోషకరం: వై.శ్రీధర్

బుద్వేల్, మే1(ప్రభాత ఉదయం) : జనాభ లెక్కల సేకరణ తో పాటు దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయమని బీజేపీ రం గారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మల్లేశ్ చారి అధ్యక్షతన గురువారం రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం అవరణలో కుల గణన చేపట్టడానికి ముందుకు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వై.శ్రీదర్ మాట్లాడుతూ, కులగణన ద్వారా దేశంలో ఏ కులం వారు ఎం త జనాభ ఉన్నారనే వివరాలు తెలుస్తాయని, దానిని బట్టి రిజర్వేషన్లు పెంపు జరుగుతుం దన్నారు. ఇది దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అధ్యక్షుడు పి.మల్లేశ్ యాదవ్, నాయకులు డి.సత్యనారాయణ ముదిరాజ్. హరికిషన్ జీ, గుంజ బాబురావు, షాబాద విజయ్ కుమార్, బండారి బాలక్రిష్ణ, సందీప్ ముదిరాజ్, ఎస్.వాసు, గొరిగె రాజు పహిల్వాన్, పి.సురేందర్, యాదగిరి, కోరని క్రాంతి, రాకేశ్ గౌడ్, ఎల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




మేడే లో పాల్గొన్న స్థానికులు

## రాజేంద్రనగర్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం మే డే సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ కి పూలమాలవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత పత్యా రా నరసింహ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో దళిత రత్న అవార్డు గ్రహీత, పంబల రాజు. నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. ఏర్పుల కుమార్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ జయంతి ఉత్సవ కమిటీ మాజీ, అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు , మంత్రి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకురాలుఝాన్సీ రెడ్డి , కన్నయ్య , నాయకులు పాల్గొన్నారు.




పదవి విరమణ చేసిన మున్సిపల్ కమిషనర్ బాలయ్యను సన్మానించిన రిటైర్డ్ ఉద్యోగులు

## పదవి విరమణ చేసిన మున్సిపల్ కమిషనర్ బాలయ్యకు ఘనంగా సన్మానం

రాజేంద్రనగర్, మే 1(ప్రభాత ఉదయం) మున్సిపల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టి పదవి విరమణ చేసిన బాలయ్యను రిటైర్డ్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గురువారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో బాలయ్య ను సత్కరించి వీడ్కోలు పలికారు. బాలయ్యను సన్మానించిన వారిలో రిటైర్డ్ ఉద్యోగులు రాములు, అంజయ్య గౌడ్, కుద్దూస్, శంకర్ లింగం, వెంకటేశ్వరరావు, పి నరసింహ షాబాద్ రాములు, పతియారా నరసింహ, జె శంకర్. పీఎం చారి. మంత్రి చంద్రశేఖర్ , ఏర్పుల కుమార్ దుంపల వేమారెడ్డి, గొడుగు సంజీవ ,సత్యనారాయణ, భీమయ్య ,మనోహర్, నరసింహ గౌడ్ ,సుమన్, చాకలి వెంకటేష్ ,మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ డి ఈ కార్యాలయంలో మే డే నిర్వహించిన ఇతెహాద్ యూనియన్ నాయకులు

## విద్యుత్ కార్యాలయంలో ఘనంగా మేడే

రాజేంద్రనగర్, మే 1 ( ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నగర్ శివరాం పల్లి లోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఇతెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. గురువారం మే డే సందర్భంగా ఇతెహాద్ యూనియన్ నాయకులు కార్మిక జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమము లో ఇతెహాద్ యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్, రీజినల్ సెక్రటరీ య న్. లక్ష్మీనారాయణ, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ యం డి. రియాజుద్దీన్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యం డి. జావిద్ ఖాన్, రీజినల్ ట్రేజ రరు సయ్యద్ ఇమదుద్దిన్, డివిజన్ ప్రెసిడెంట్ మీర్ బాసిత్ అలీఖాన్, జనరల్ సెక్రటరీ యం డి. ఖాజా పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ య న్. శ్రీనివాస్ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం డి. జహంగీర్, షేక్ వహీద్ పాల్గొన్నారు.




## యావత్ భారత దేశంలోని ప్రతి కులానికి న్యాయం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కుల గణన ప్రక్రియకు పాలాభిషేకం

### మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి.రవికాంత్ రెడ్డి

రాజేంద్ర నగర్,1మే(ప్రభాత ఉదయం):యావత్ భారత దేశంలోని ప్రతి కులానికి న్యాయం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కుల గణన ప్రక్రియ మొదలుపెట్టాలని సంచలన నిర్ణయం తీసుకోవడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బి.రవికాంత్ రెడ్డి తెలిపారు.గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి చెట్టు సర్కిల్లో కులగరణ నిర్వహించాలని సంచల నిర్ణయం తీసుకున్నందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగిందని ఆయన అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...మనదేశంలో కులగనున జనగణన లెక్కలను పారదర్శకంగా చేస్తామని చెప్పడంతో వారి నిర్ణయానికి స్వాగతం పలుకుతూ పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్,జిల్లా కౌన్సిల్ నెంబర్ చిలుకూరి బీరప్ప,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జేసిద్దప్ప,మహిళా మోర్చా అధ్యక్షులు అనిత,అప్పల,మాజీ కో ఆప్షన్ సభ్యులు జై లక్ష్మి,పద్మజా,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి.శివకుమార్,మణికొండ మున్సిపాలిటీ ఓబిసి మోర్చా అధ్యక్షులు బి.శంకర్,ఓబిసి మోర్చా కార్యదర్శి రేఖ ఆనందరావు,మాజీ వార్డు సభ్యులు డి.రాజేష్,మధు,ఓర్స్ ఎస్ వెంకటేష్,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**ప్రభుత్వ పథకాల అమలులో కూకట్ పల్లి నియోజకవర్గం ముందంజలో ఉంది**

**భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చిన దీటుగా ఎదుర్కోవాలి.. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఏ, బి బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం పిసిసి పిలుపుమేరకు ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా పోస్టులకు ఆశావహుల నుండి నియోజకవర్గ అబ్జర్వర్ పారిజాత రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిదరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తుల వడపోత అనంతరం అర్హులైన వారిని పార్టీ పట్ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ పథకాల అమలులోను కూకట్ పల్లి నియోజకవర్గం నెంబర్ వన్ గా ఉ ఒంటుందని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా దీటుగా ఎదుర్కొందామని విజయం సాధిస్తామని కార్యకర్తలను ఉ త్సాహపరిచారు. పిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ మాట్లాడుతూ నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి పట్ల కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఒక్క ఫోన్ కాల్ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రపంచ కార్మికుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం) జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు. కార్మికులందరూ లేబర్ కార్డు,ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం సదుపాయాలని వినియోగించుకోవచ్చు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రం ఉపయోగించుకోవాలన్నారు. వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్,మోయిన్ పాషా అడ్వకేట్లు వి. రాజేందర్, బి.శ్రీనివాసులు,లక్ష్మణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


# ఎడ్ల బండ్లకి దారివ్వండి

**రైల్వే అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 1 (ప్రభాత ఉదయం)రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఎడ్ల బండ్లకు దారివ్వాలని రైల్వే అధికారులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశించారు. గురువారం ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామ శివారులో రైతులు తమ వ్యవసాయ భూములలోకి రైతులు ఎండ్ల బండ్లను వెళ్లడాని రైల్వే అధికారులు నిషేదించడంతో రైతులు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని ఆశ్రయించారు. ఎమ్మెల్యే జాంపల్లి గ్రామాన్ని చేరుకొని రైల్వే ట్రాక్ ను పరిశీలించారు. రైల్వే ట్రాక్ వెంబడి దాదాపు రెండు వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రలకు రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో వెళ్ళడాన్ని రైల్వే అధికారులు నిరకరించడం సరైంది కాదని రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి రైతుల పట్ల న్యాయంగా వ్యవహారించాలని రైతులను తమ వ్యవసాయ క్షేత్రాకు వెళ్ళడానికి ఎటువంటి ఆటంకాలు చేయవద్దని కోరారు.రైల్వే అధికారులు స్పందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు .ఎమ్మెల్యే వెంటా సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జాంపల్లి గ్రామస్తులు, రైల్వే అధికారులు ఉన్నారు.



# కోత్వాల్ గూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం



శంషాబాద్, మే 1(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం కోత్వాల్ గూడ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం భీమ్ రావు మాల సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. కొత్వాల్ గూడ సంఘం అధ్యక్షులుగా అధ్యక్షులుగా చేవెళ్ల గిరి , ప్రధాన కార్యదర్శిగా చేవెళ్ల రాకేష్ , కోశాధికారిగా పిల్లి రాహుల్ కుమార్ , ఉపాధ్యక్షులుగా పాత్యా రా రాములు , సిద్ధం విజయ్ , చెరుకుల శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ గా చెరుకుల శ్రీనివాస్, నీరటి నరసింహ, పత్తి నర్సింగ్ రావు ,పి శ్రీనివాస్ , పంబాల చంద్రయ్య ,పి శేఖర్ , ఆవుల బెంజిమన్, చేవెళ్ల కృష్ణ, చేవెళ్ల రమేష్ పిల్లి ప్రేమ్ రాజు,పి ఎలీషా , నవీన్ కుమార్ , ఆవుల సెలబ్, పి రాజు, చెరుకుల నరసింహ, చెరుకులఅంజయ్య తదితరులు పాల్గొని పెద్దలకు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన మూలమల్ల శౌర్య రెడ్డి



మూలమల్ల శౌర్య రెడ్డి.. తల్లిదండ్రులు, సోదరితో మూలమల్ల శౌర్య రెడ్డి

కొత్తకోట, మే1 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పెద్దలు మూలమల్ల సత్యనారాయణ రెడ్డి మనమరాలు మూలమల్ల శౌర్య రెడ్డి ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. హైదరాబాదులోని హ్యాబిట్స్ లో గల రోజరీ కాన్వెంట్ స్కూల్లో చదివిన శౌర్య రెడ్డి పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణురాలయ్యారు. పదో తరగతిలో మంచి ఫలితం సాధించిన మూలమల్ల శౌర్య రెడ్డి ని తాత రిటైర్డ్ ఉపాధ్యాయులు మూలమల్ల మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, తల్లిదండ్రులు మూలమల్ల చక్రి గిరివర్ధన్ రెడ్డి, పల్లవి, మాజీ వైస్ ఎంపీపీ బి రాములు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు



# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాలి: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉ దయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి, వృత్తి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉ ఒంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




# దేశంలోనే రాహుల్ గాంధీ గారి విజన్ అమలు కాబోతుంది

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం.. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) జనగణనతో పాటు కులగణన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం. దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాము. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని, దేశంలో 90 శాతం ఉన్నపేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో దక్కాల్సిన వాటా కోసం కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడింది అన్నారు. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అమలు చేయాలి. కుల గణన సొంత గుప్పిట్లో పెట్టుకోకుండా జనాభా ప్రాతిపదికన సంపద పంచాలి అన్నారు. బీసీ కులగణన అంటే చేయలేరని ఎగతాళి గా చూశారు. హైడ్రా కూడా దేశంలో ఆదర్శంగా నిలవబోతుంది అని, మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికులకు ఒక ముసాయిదాను తెస్తుంది. దీనితో తెలంగాణ లో 40వేల మంది కార్మికులకు న్యాయం జరుగుతుంది అన్నారు.



# వివేకానంద నగర్‌లో ఘనంగా కార్మికుల దినోత్సవం వేడుకలు

**కార్మికులను సన్మానించిన జనంపల్లి పురేందర్ రెడ్డి**

కూకట్‌పల్లి, మే1 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవం గురువారం పారిశుద్ధ కార్మికులు, కాలనీలో వివిధ పనులు చేసే కార్మికులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికురాలు వెంకటమ్మ చే కేక్ కట్ చేయించి మిఠాయిలు కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు పంచిపెట్టారు. సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు కర్షకులతో మేము ఎల్లప్పుడు కాలనీలో కలిసి మెలిసి పనులు చేయించుకుంటూ ముందుకెళుతున్నాం అని, అలాంటి కార్మికులకు సన్మానం చేయటం మాకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. కార్మికులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి ప్రసాద్ మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్, నాగేందర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, గ్రానైట్ సూర్యనారాయణ మూర్తి, మాధవ్, లక్ష్మీనారాయణ, కార్మికులు రవీందర్ నాయక్, అనసూయమ్మ, శ్రీను, భాస్కర్, సూరి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక జెండా ఎగరవేస్తున్న చెన్నూరు సిపిఐ మండల నాయకులు

# అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకుందాం:

**చెన్నూరు మండల సిపిఐ కార్యదర్శి నెన్నెల సమ్మయ్య**

చెన్నూరు, మార్చి 01. (ప్రభాత ఉదయం) : కార్మికుల హక్కుల సాధన కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను అనునిత్యం స్మరించుకోవాలని సీపీఐ పార్టీ చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య అన్నారు. గురువారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో 139వ మేడేను పురస్కరించుకొని ఆయన ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 19వ శతాబ్దంలో కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా మే 1న మేడే జరుపుకుంటున్నామని, అప్పట్లో కార్మికులు రోజుకు 12 గంటల పైనే పనిచేయాల్సి పరిస్థితి ఉండేదని, తక్కువ జీతాలు, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఉండేవి కావని, ఈ పరిస్థితులు 1986లో అమెరికాలోని చికాగోలో 8 గంటల వర్క్ డే కోసం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పెద్ద బాంబు దాడి జరిగిందని, ఈ సంఘటనలో అనేకమంది ప్రాణాలు కోల్పోగా, చాలామంది గాయపడ్డారని, నాటి నుండి వారి త్యాగాలకి గౌరవంగా ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన వివరించారు. హక్కుల సాధన కోసం అమరులైన వీరుల బాటలో నడుస్తూ, వారి ఆశయసాధనకై కృషి చేస్తామని సమ్మయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ చెన్నూరు టౌన్ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు బడికల మదనయ్య, సూత్రం నారాయణ, ఏదార్ల శంకర్, కంకణాల కృష్ణయ్య, గుండాల లక్ష్మణ్, పాతర్ల తిరుపతి, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608